రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, ఈ నెల 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

అష్టలక్ష్మి దేవాలయంలో లక్ష తులసి పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు

అమ్మవారికి లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఆదిత్యనగర్‌కాలనీలోని లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తొలి ఏకాదశి.. ప్రత్యేక పూజలు

మన్సూరాబాద్, జూలై 17: తొలి ఏకాదశిని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆదిత్యనగర్‌కాలనీలోని లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున హాజరై వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో అర్చనలు, అభిషేకాలు, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్‌పర్సన్ టి. సంతోషికుమారి, టి.మోహన్‌రెడ్డి, రవికుమార్ గుప్తా, ఎన్‌వీఆర్ నాగరాజు, వీఎస్ఎన్ మూర్తి, కృష్ణమూర్తి, అర్చకులు కొండలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష తులసి పూజ

ఆర్కేపురం, జూలై 17 : ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా కొత్తపేట వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే భక్తులు దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి రాఘవాచార్యుల ఆధ్వర్యంలో లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ సురేశ్, ఫౌండర్ చైర్మన్ గౌరీశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి ఐత అంజయ్య, వైస్ చైర్మన్ నాగమల్ల శ్రావణ్ కుమార్, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, ఉమాపతి, మాలే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

విద్యార్థి పోరు గర్జన సభ ఆగస్టు 10కి వాయిదా

మలక్‌పేట, జూలై 17: దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన విద్యార్థి పోరు గర్జన సభను వాయిదా వేసినట్లు పెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కోళ్ల కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 10న సభను నిర్వహించనున్నామని, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

త్యాగాలకు ప్రతీక మొహర్రం

నేదునూరులో పీర్లను దర్శించుకుంటున్న ప్రభాకర్‌రెడ్డి

దాసర్లపల్లిలో పీర్లను దర్శించుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిర దేవేందర్

కందుకూరు, జూలై 17: త్యాగాలకు ప్రతీక మొహర్రం అని బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ తెలిపారు. బుధవారం మొహర్రం ముగింపు సందర్భంగా మండల పరిధిలోని కొత్తగూడ, దాసర్లపల్లి, నేదునూరు, దెబ్బడగూడ, పులిమామిడి, మహమ్మద్‌గర్, గూడూరు, లేమూరు, సరస్వతిగూడ, అగన్‌మియగూడ, చిప్పలపల్లి తదితర గ్రామాల్లో పీర్ల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులు కుంటల్లో నిమజ్జనం నిర్వహించారు. దాసర్లపల్లిలో మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, నేదునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పులిమామిడిలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. మతసామరస్యానికి సమైక్యతకు ప్రతిరూపంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల కో కన్వీనర్ ఎండీ అష్జల్ బేగ్, ఎండీ ఖదీర్, అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు గౌరవం లేదా..?

మన్నే జయేందర్ ముదిరాజ్

కందుకూరు, జూలై 17: ఇందిరమ్మ రాజ్యాంలో మహిళలకు దక్కే గౌరవం ఇదేనా..? అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అవమానపరుస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఓటమి ఎరుగని ఆమెను రాజకీయంగా దెబ్బతియాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆర్కేపురంలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని స్టేజిపైకి ఎలా ఆహ్వానిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతున్నారని.. తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇది చాలదన్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమైన ఆమె పట్ల మాట్లాడటం భావ్యం కాదని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక అడ్డదారిలో రాజకీయం చేస్తున్నారని వివరించారు.

మహిళా ఎమ్మెల్యేను అవమానించడం సిగ్గుచేటు

జలాల్పూర్ సునీత బాల్‌రాజ్

బడంగ్‌పేట, జూలై 17: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జలాల్పూర్ సునీతా బాల్‌రాజ్ ఆరోపించారు. అధికారిక కార్యక్రమాల్లో సంబంధం లేని వ్యక్తులను ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వేదిక పైకి పిలువడం ఎంతవరకు సమంజసం అన్నారు. మాజీ మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పి.సబితా ఇంద్రారెడ్డిని అవమానించడం సిగ్గు చేటన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అవమానించడమేనా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకత్వం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగులను, కోచింగ్ సెంటర్ల యజనుమానులను అవమానించడం బాధకరమన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమితులైన నేరేళ్ల శారదకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దెబ్బడగూడ తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి. చిత్రంలో పలువురు కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్‌యుఐ నాయకులు తల్లోజు వినోద్ చారి, తదితరులు ఉన్నారు. – కందుకూరు, జూలై 17

గడ్డిఅన్నారం డివిజన్ వీఅండ్‌టీ కాలనీలో శ్రీగణేశ్ యువ భక్త మండలి ఆధ్వర్యంలో ప్రతియేటా ఈకో ఫ్రెండ్లీ భారీ గణనాథున్ని ప్రతిష్ఠిస్తున్నారు. ఈ ఏడాది 37 అడుగుల మట్టి గణనాథున్ని ప్రతిష్ఠిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం కర్ర పూజా కార్యక్రమాన్ని గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. – ఎల్బీనగర్

కార్పొరేటర్ బండారు మనోహర్‌కు పితృవియోగం

బడంగ్‌పేట, జూలై 17: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ బండారు మనోహర్‌కు పితృవియోగం కలిగింది. బండారు మనోహర్ తండ్రి బండారు మాలప్ప అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

అప్రమత్తంగా ఉండాలి

రామంతాపూర్,జూలై 17 : సీజనల్ వ్యాధులపై హబ్సిగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో బుధవారం కార్పొరేటర్ చేతన ఆధ్వర్యంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందడం ద్వారా డెంగీ తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. చెత్త, మురుగు నిల్వ ఉండకుండా ప్రజలు ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ చందన,డీపీవో ఉమాదేవి, నరేశ్‌రెడ్డి, ఎల్లాచారి ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మణికొండ, జూలై 17: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. మంచిరేవుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రూ.50 లక్షలు, రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ లంకల పద్మవీరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కొంతకాలంగా నెలకొన్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు నిధులను మంజూరు చేయించామన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం ఉపయోగానికి తీసుకువస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, శ్రీనివాస్, యూత్ సభ్యులు థామస్, శశిధర్‌రెడ్డి, కిరణ్, ప్రశాంత్‌రెడ్డి, రాజుగౌడ్, జయరాజు, ప్రశాంత్‌రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్షపుష్పార్చన

రామంతాపూర్,జూలై 17: తొలి ఏకాదశి సందర్భంగా రామంతాపూర్ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి లక్ష పుష్పార్చన ఘనంగా జరిగింది. వందలాదిమంది భక్తుల మధ్య విష్ణు సహస్రనామ పారాయణం కన్నుల పండుగగా సాగింది. ఆలయ ధర్మకర్త కోట్ల నర్సింహారెడ్డి , ఆలయ అర్చకులు, స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్



ఏకలవ్యుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ గిరిజన కార్పొరేట్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ బెల్లయ్యనాయక్, కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, తదితరులు

మన్సూరాబాద్ జూలై 17: మన్సూరాబాద్ డివిజన్ ఎరుకల నాంచారమ్మకాలనీలో ఎరుకల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనం గంగయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకలవ్యుడి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గిరిజన కార్పొరేట్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ బెల్లయ్యనాయక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏకలవ్యుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ.. ఎరుకల కులస్తులు అభివృద్ధికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్య, ఉద్యోగ రంగాల్లో ఎరుకల కులస్తులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, నాయకులు రమేశ్‌నాయక్, చిలకమర్రి శేఖర్, చర్ల రమేశ్‌రెడ్డి, స్వామి, కోనేటి చిన్న నర్సింహ, అనిత, భారతమ్మ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

కొత్తూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కందుకూరు, జూలై 17: గ్రంథాలయ బలోపేతానికి కృషి చేస్తానని అభివృద్ధి కమిటీ చైర్మన్ తోకల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గ్రంథాలయంలో యువకుల సమావేశం నిర్వహించిన అనంతరం.. అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా తోకల శ్రీనివాస్, వైస్ చైర్మన్లుగా అక్కెనపల్లి శ్రీనివాస్, కాకర్ల ప్రభాకర్, పొట్లగారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల రాజు, కోశాధికారిగా మీగడి శ్రీకాంత్, కర్నాటి రాజేశ్, ఆర్గనైజర్లుగా లకుమల్ల శేఖర్, ఉర్లపల్లి ప్రసాద్, లకుమల్ల ప్రకాశ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఎంపికైన కార్యవర్గాని సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పొట్టి ఆనంద్, బండి నర్సింహ, ఏముల కృష్ణ, కర్నాటి బాబు, రవికుమార్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, నవీన్, ఈశ్వర్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి

అంబేద్కర్‌నగర్‌లోని సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, జూలై 17: అంబేద్కర్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రతిరోజు కాలనీల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అంబేద్కర్‌నగర్ కాలనీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- ఏకపక్షంగా వ్యవహరించిన జస్టిస్ నర్సింహారెడ్డి
- బాధ్యతల నుంచి తప్పుకోవాలన్న న్యాయస్థానం
- ఫలించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ న్యాయపోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత చిత్తలూరి వెంకటేశ్వర్లు

చంపాపేట, జూలై 17: విద్యుత్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి వ్యవహరించిన తీరును తప్పుబడుతూ సుప్రీంకోర్టు అభ్యంతరం తెలపడం హర్షణీయమని లింగోజిగూడ మాజీ కౌన్సిలర్ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నేత చిత్తలూరి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం లింగోజిగూడ డివిజన్ పరిధి సాయినగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. విద్యుత్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి వ్యవహార శైలిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ పరిగణంలోకి తీసుకుని అభ్యంతరం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విచారణ కమిషన్ చైర్మన్‌గా నర్సింహారెడ్డి అనర్హుడని.. వారు ఆ పదవి నుంచి గౌరవంగా తప్పుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడే ప్రకటించడం జరిగిందన్నారు. విచారణ కమిషన్ చైర్మన్ హోదాలో ఉండే వారు రాజకీయాలకు అతీతంగా ఉండాలని.. రాజకీయ కక్షసాదింపులకు పాల్పడే వారికి సహకరించడం సరికాదని కేసీఆర్ చేసిన సూచనలను గుర్తు చేశారు. ఇందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్ ఇచ్చిన తీర్పు పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ సుధాకర్, మాజీ వార్డు సభ్యులు పార్షపు శ్రీధర్, నరేశ్‌గుప్తా, కొండూరి శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రీయ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

వీరభద్రీయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సావనీర్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

మన్సూరాబాద్ జూలై 17: వీరభద్రీయ (వీరముష్టి) కులస్తుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి బిగ్‌బజార్ చౌరస్తా సమీపంలోని ఎస్‌కే గార్డెన్‌లో బుధవారం వీరభద్రీయ (వీరముష్టి) సంఘం కేంద్ర కమిటీ స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వీరభద్రీయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సావనీర్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు కాటిపల్లి వీరస్వామి, రాజేశ్వర్‌రావు, మిట్టపల్లి పోచయ్య, కొండయ్య, కడెం జంగయ్య, కాటిపల్లి రవికుమార్, కాటిపల్లి విఠల్, శివరాజ్, గండిస్వామి, విజయ్‌చందర్, చెవ్వ శ్రీనివాస్, కాటిపల్లి ఎల్లేశ్, కాటిపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.